అవినీతి పూర్తిగా తగ్గింది..

ప్రశ్న : ధరణి పోర్టల్ కావాలా..? భూమాత కావాలా? ధరణితో ఎలాంటి ప్రయోజనమున్నది?

రైతు : ధరణి పోర్టల్‌తో రెవెన్యూ కార్యాలయాల్లో అవినీతి పూర్తి తగ్గింది. ఇదివరకు భూములకు సంబంధించిన రికార్డుల కోసం చాలా ఇబ్బందులు పడ్డాం. వివరాలు తెలుసుకునేందుకు ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వచ్చేది. సర్వేనెంబర్లు తెలిసేవి కావు. సరైన మ్యుటేషన్స్ లేకపోవడంతో రికార్డులు తారుమారయ్యాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ సారు రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన చేపట్టారు. రికార్డులన్నింటినీ ఆన్‌లైన్‌లో భద్రపరిచారు. ధరణి వల్ల ఒక్క రైతులకే కాదు.. అన్ని వర్గాల వారికి ఎంతో మేలు జరుగుతున్నది.

ప్రశ్న: ధరణిని తొలగించి టీపీసీసీ అధ్యక్షుడు భూమాత పోర్టల్‌ను తెస్తామని అంటున్నారు? దీనిపై మీరు ఏమంటారు?

రైతు : ధరణి పోర్టల్ ఉండాలి. అది తీసివేస్తే సమస్యలన్నీ చుట్టుముడుతాయి. గ్రామాల్లో భూములకు సంబంధించి వివాదాలు ఏర్పడుతాయి. ఒకరి భూమిలో మరొకరు సాగు చేస్తారు. కబ్జాదారులు పుట్టుకొస్తారు. మళ్లీ పట్వారీ వ్యవస్థను తెచ్చి పెడతారు. గ్రామంలో పట్వారీలు చెప్పిందే వేదం అవుతుంది. వినకపోతే తమ భూముల్లో వేలు పెడుతారు. అప్పుడు ఏ కొంచెం తేడా వచ్చినా రికార్డులు సరిచేసుకోవడానికి అధికారులకు లంచాలు ఇవ్వాలి. ధరణి వచ్చిన తర్వాత ఎవరికీ లంచాలు ఇవ్వాల్సిన పనిలేదు. మన భూముల రికార్డులు మనమే ధరణి పోర్టల్‌కు వెళ్లి చూసుకోవచ్చు. ఇదే విధానం బాగుంది.

- లక్ష్మణ్‌గౌడ్, రైతు, చందాపూర్ గ్రామం, మక్తల్ మండలం

గుంట భూమికూడా తేడారాదు..

కంపూటర్ల ధరణిలో భూమి ఆన్‌లైన్ చేసినందుకు భద్రంగా ఉంది. ఒక్క గుంట కూడా తేడా రాలేదు. ఎప్పటికప్పుడు కంప్యూటర్ల ఎక్కించి పాలుభాగాలు పంచి ఇస్తే అందరికీ సంగ్గా భూమి వచ్చింది. రైతు బంధు గిట్ల అందరికీ వస్తుంది. అదే పాత పద్ధతైతే రికార్డుల్లో పేర్లు మార్చినికె ఎన్ని నెలలు తిరుగుతుంటిమో. లెక్కలు సరిగ్గ చేయకుండా ఒకరికి ఎక్కువ, ఒకరికి తక్కువ భూమి ఇచ్చి పట్వారీలు ఆడిందే ఆట.. పాడిందే పాట.. ఇప్పుడా పరిస్థితి లేకుండాపోయింది. ఆన్‌లైన్‌లో భూమి భద్రంగా ఉంటుంది. మనకి తెల్యకుండా ఏమీ చేయనింకె లేకుండా పోయింది. లేకపోతే ఎవరు చెబితే వాళ్లు ఇష్టమొచ్చినట్లు రికార్డుల్లో పేర్లుమార్చి ఊకె సతాయించి పైసలు తింటుండ్లి. పైరవీకార్లకు, పట్వారీకి, ఆఫీసర్లకు ఎన్ని పైసలిచ్చినా పట్టా బుక్కు రాకుండె. ఇప్పుడు ఒక వేలిముద్ర పెడితే చాలు గంటలోపే మన పేరుమీద భూమి మారిపోతుంది.

పైరవీకారులు పుట్టకొస్తరు..

తెలంగాణ వచ్చినంక కేసీఆర్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణితో రైతులకు భూములపై ధైర్యం వచ్చింది. గతంలో ఉన్న వీఆర్వో వ్యవస్థ వల్ల భూ రికార్డులు మార్పులు, చేర్పులు చేసుకోవాలంటే మస్తు ఇబ్బందులు పడేటోళ్లం. రిజిస్ట్రేషన్ సమయాల రెవెన్యూ, రిజిస్ట్రేషన్ ఆఫీసులల్ల ప్రతి ఫైల్‌కు అంతో ఇంతో ముట్టజెప్పకుంటే పని కాకుండె. రిజిస్ట్రేషన్ చేసుకునేటప్పుడు డాక్యుమెంట్ రైటర్లకు, ఆఫీస్‌ల మామూళ్లు ఇయ్యాల్సిందే. ధరణి వచ్చినంక స్లాట్ బుక్ చేసుకుని నేరుగా తాసీల్దార్ కాడికి పోయి రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నం. ఇప్పుడు ఎవరికి రూపాయి ఇయ్యాల్సిన పనిలేదు. రిజిస్ట్రేషన్ అయినంక ఇదివరకే పాస్ బుక్ ఉంటే వెంటనే ఎంట్రీ చేసి ఇస్తున్నరు. కొత్తదైతే 15 రోజులళ్ల నేరుగా ఇంటికొస్తుంది. పైరవీకారుల బెడద తప్పింది. లంచం ఇయ్యాల్సిన పని కూడా లేదు. రైతు వేలిముద్ర లేకుంటే మన భూమి మారే అస్కారమే లేదు. తాసీల్దార్, కలెక్టర్ కూడా యజమాని అనుమతి లేకుండా భూమికి సంబంధించి మార్పులు చేయలేరు. పూర్తి హక్కులు రైతులకొచ్చినయ్. కాంగ్రెసోళ్లు ధరణిపై అవగాహన లేక ఏవేవో మాట్లాడుతున్నరు. ధరణిని బంగాళాఖాతంలో కలుపుతమంటున్నరు. ముందు ఆ పార్టీనే బంగాళాఖాతంలో కలుపుదాం. ధరణితోనే భూ రికార్డులు పదిలం. ఎవరు ఏమన్నా ధరణి మంచిగుంది. రేవంతిరెడ్డి వద్దు.. భూ మాత వద్దు.. మూడు గంటల కరెంట్ వద్దు.. రేవంత్ నీకో దండం.. మీ పార్టీకో దండం.. మాకు ధరణినే ముద్దు.. ధరణి ఉంటేనే మా భూములకు రక్ష. మాకోసం ఎంతగానో ఆలోచిస్తున్న సీఎం కేసీఆర్ సార్ వెంట మేమంతా ఉంటాం.

- మురళీధర్ రెడ్డి, రైతు, కిష్టాపూర్ గ్రామం, ధన్వాడ మండలం

- కుతంత్రాలు పన్నుతున్న కాంగ్రెస్
- ధరణిపై రేవంత్ మాటలకు రైతన్న ఆగ్రహం

పహాణీలొస్తే పరేషానే..

- పట్వారీ, పటేల్‌గిరి వస్తే ఎన్కటి కష్టాలే..
- అక్రమ రిజిస్ట్రేషన్లకు ఆస్కారమంటూ కన్నెర్ర
- రెవెన్యూ సంస్కరణలకు ఆగిపోయే ప్రమాదం
- కేసీఆర్ ప్రవేశపెట్టిన పోర్టల్‌కే కర్నకుల జై

ధరణి లేక ఎకరా 3గుంటలు నష్టపోయా..

మా అమ్మమ్మ వాళ్ల ఊరు కొత్గి మండలంలోని హన్వాన్ పల్లి. మా అమ్మకు 2.30 ఎకరాలున వాళ్ల నాయన 30 ఏండ్ల కిందట ఇచ్చారు. అయితే, పొలం ఉంటది, ఎక్కడికి పోతదని అనుకున్నాం. 2019లో వెళ్లి మండల కార్యాలయంలో పొలం చూసుకుంటే అందులో నుంచి 239 సర్వే నంబర్‌లో ఉన్న 2.30 ఎకరాలకు గానూ 1.03 ఎకరాల పొలం లేదు. అధికారులను అడిగితే మీ నాయిన పొలం అమ్ముకున్నాడని చెబుతున్నారు. అలా రికార్డుల్లో కూడా నమోదు చేశారు. నిజానికి మా నాయన పొలం అమ్మలేదు. పట్వారీ వ్యవస్థ ఉన్నందుకే మా ప్రమేయం లేకుండా 1.03 ఎకరాల పొలాన్ని రికార్డుల్లో మార్చారు. దీనిపై ఎన్ని సార్లు మండల కార్యాలయానికి వెళ్లినా ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. సీఎం కేసీఆర్ ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ అప్పుడే ఉండిఉండే మాకు అన్యాయం జరిగేది కాదు. ధరణి విధానం చాలా బాగున్నది. ఈ విధానాన్ని ఎత్తివేయాలని కాంగ్రెసోళ్లు ఆలోచన చేస్తున్నారు. వారికి ఓసారు ధమాక్ ఉందో లేదో తెలియదు. కాంగ్రెస్‌లో ఉన్నోళ్లంతా దళారులే కాబట్టి పట్టాదారులను, రైతులను మోసం చేసేందుకు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మాయమాటలకు రైతులు, పట్టాదారులు మోసపోవద్దు. నా మాదిరిగా ఎవ్వరూ నష్టపోకండి.

- అనుమనోళ్ల రాందెడ్డి, హన్వాపూర్ గ్రామం, భూత్పూర్ మండలం

భూములను ఖతం చేస్తరు.. ఇది పక్కా..

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే భూములను ఖతం పట్టిస్తరు. రేవంత్‌రెడ్డి మాటలు చూస్తుంటే ఎప్పుడు అధికారంలోకి రావాలి.. భూములను ఎప్పుడు మింగాలే అని అన్నట్టుంది. సీఎం కేసీఆర్ ముందు చూపుతో ధరణిని అమల్లోకి తెచ్చి ఎవరి భూములు వారికి భద్రం చేసిండు. తెలంగాణ రాక ముందు భూములు అమ్మాలన్నా.. కొన్నాలన్నా.. పది మందితో కలిసి నారాయణపేట రిజిస్ట్రేషన్ ఆఫీస్‌కు పోయి పట్టా చేయించేటోళ్లం. ఖర్చులు భారీగా అయ్యేవి. లంచం ఇవ్వాల్సి వచ్చేది. అయినా ఒక్కోసారి పని అయ్యేది కాదు. రోజుల తరబడి తిరిగేటోళ్లం. రైతుకు రిజిస్ట్రేషన్ ఖర్చు మాత్రమే కాకుండా.. రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు వెంట వచ్చినోళ్లకు తిని తాగనింకెనే అయిపోయేటివి. ఇప్పుడు ఆ బాధ తప్పింది. ధరణితో తరతరాల వరకు భూములను భద్రంగా ఉంచుకోవచ్చు. కాంగ్రెస్ పరిపాలనను ఎప్పటి నుంచో చూసినం. రైతుకు గానీ పేదోడికి గానీ చేసిందేమీలేదు. నేనే కాదు.. ఊరోళ్లు సైతం బాజాప్ప కారు గుర్తుకే ఓట్లేస్తరు.

- నర్సింహులు, రైతు, తిప్రాస్‌పల్లి గ్రామం, ఊట్కూర్ మండలం

రికార్డులు మార్చి ముంచుతరు..

ధరణిని తీసేస్తే పట్వారీ వ్యవస్థ వస్తుంది. ఆ వ్యవస్థ కానీ వస్తే రైతుల భూ రికార్డులు మార్చి రైతులను నిలువునా ముంచుతరు. ధరణి వచ్చాకే మా భూములకు రక్షణ ఏర్పడింది. మా భూములు ఎక్కడ ఉన్నాయి. ఎంత ఉన్నాయో తెలుస్తుంది. రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగకుండా నేరుగా మీ సేవకు పోయి మాకు కావాల్సిన పత్రాలు ఐదు నిమిషాల్లో తీసుకుంటున్నాం. పాత పద్ధతి వస్తే పట్వారీలకు పైసలిచ్చి రోజుల తరబడి తిరిగినా.. అవసరమున్న పత్రాలు ఇవ్వరు. పని ఇడిసిపెట్టుకొని రోజుల తరబడి తిరగలేం. రేవంత్ రెడ్డిది చెత్త ఆలోచన. రైతులు బాగుండడం ఆయనకు ఇష్టంలేదు. రైతులను కష్టపెట్టాలని చూస్తున్నారు. మండలంలోనే భూముల రిజిస్ట్రేషన్ 15 నిమిషాల్లో అవుతుంది. పట్టా పాస్‌బుక్కులు కూడా నేరుగా ఇంటికే వస్తున్నాయి. కాంగ్రెస్ వస్తే మళ్లీ కష్టాలు మొదటికి వస్తాయి. కాంగ్రెస్ వద్దు.. వాళ్ల భూ మాత వద్దు.. ధరణియే ముద్దు..

- నర్సింహారెడ్డి, రైతు, పస్కుల గ్రామం, మరికల్ మండలం

డబ్బు లిచ్చినా ఫైల్ కదలకపోయేది..

తెలంగాణలో ధరణి తీసేస్తామని కాంగ్రెస్ నాయకులు చెప్పడం విడ్డూరం. ధరణి పోర్టల్ తీసేస్తే మళ్లీ దళారుల రాజ్యం వచ్చే ప్రమాదం ఉన్నది. పటేల్, పట్వారీ వ్యవస్థతో నాలాంటి పేద వీలు లేదు. ఐదు నిమిషాల్లో భూమి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ పూర్తవుతున్నాయి. గతంలో నా భూమి ఆన్‌లైన్ చేసుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాను. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో భూమి రైతులకు ఇబ్బందులు తప్పవు. సీఎం కేసీఆర్ నిరుపేద రైతుల కోసం ఎంతో ముందు చూపుతో ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చారు. దీంతో రెవెన్యూ శాఖలో అవినీతి, అక్రమాలు పూర్తిగా తగ్గిపోయాయి. భూ యజమాని ప్రమేయం లేకుండా ఎలాంటి భూ లావాదేవీలు చేయడానికి ఆన్‌లైన్ చేయాలంటే నానా అవస్థలు పడేవాళ్లం. రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత మ్యుటేషన్ కోసం చెప్పులరిగేలా తాసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగినా పని జరిగేది కాదు. డబ్బులిచ్చి రెవెన్యూ అధికారులను వేడుకున్నా ఏండ్ల తరబడి ఫైలు కదలక పోయేది. ఇప్పుడు ఎవరికీ లంచం ఇవ్వాల్సిన పని లేదు. కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. వేలిముద్రతో పని పూర్తవుతుంది. గతంలో అవినీతి అక్రమాలను పెంచి పోషించిన కాంగ్రెస్ నాయకులు మళ్లీ దళారీ రాజ్యానికి ఆజ్యం పోయాలని చూస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ధరణి పోర్టల్ ఉండాల్సిందే. మళ్లీ సీఎంగా కేసీఆర్‌ను గెలిపించుకోవాల్సిందే.

- వడ్డె రాములు, రైతు, లోకిరేవు గ్రామం, నవాబ్‌పేట మండలం

ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

కరెంటు లేక వలస పోయెటోళ్లం..

సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కరెంటు లేకపోవడంతో తండాను విడిచి కుటుంబంతో సహా వలస వెళ్లేవాడిని. నాకున్న మూడెకరాలను బీడుగా పెట్టి ముంబాయి వెళ్లి సుమారుగా 15 ఏండ్లు వలస కూలీగా బతికిన. తెలంగాణ వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ ఇచ్చిన 24 గంటల కరెంటుతో మా జీవితాలే మారిపోయినయ్. నిరంతర ఉచిత విద్యుత్, రైతు బంధు వంటి పథకాలు అమలు చేయడంతో ముంబాయి వదిలి తండాకు వచ్చాను. మా పొలంలో భూగర్భజలాలు పెరగడంతో బోరులో పుష్కలంగా నీళ్లు వచ్చినయ్. 24 గంటల కరెంటుతో ఏడాదికి రెండు పంటలు పండుతున్నాయి. గతంలో అర ఎకరా కూడా సాగయ్యేది కాదు. ఇప్పుడు మూడెకరాలు సాగు చేస్తుండడంతో ఆదాయం బాగా వస్తున్నది. గతంలో భార్యాపిల్లలను విడిచి కానని రాజ్యం పోయి బతికేటోడిని. ఇప్పుడు హాయిగా వ్యవసాయం చేసుకుంటూ ఇంటి వద్దే ఉంటున్నా. ఇప్పుడు కాంగ్రెస్ నాయకులు అమలుకు సాధ్యం కాని హామీలు ఇస్తున్నారు. కర్ణాటక రాష్ట్రంలో 24 గంటల కరెంటు ఇస్తామని చెప్పి మోసం చేసి ఓట్లు వేయించుకొని.. కేవలం 3 గంటల మాత్రమే ఇస్తున్నది. అక్కడ రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేసి పరిస్థితులు నెలకొన్నాయి. ఇక్కడ కూడా కాంగ్రెస్‌కు ఓటేస్తే అలాంటి పరిస్థితులే ఏర్పడే ప్రమాదం ఉంది. కాబట్టి రైతులందరూ గమనించి ఓటేయాలి.

- తుమ్మీరాంనాయక్, రైతు, సత్తోనిపల్లి తండా, నవాబ్‌పేట మండలం

మళ్లా టార్చి లైట్లు కొనుక్కునుడైతది..

కాంగ్రెస్ హయాంలో కరెంట్ లేక నానా ఇబ్బందులు పడ్డారు. ఇప్పుడేమో 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని కాంగ్రెస్ నేతలు ఉచిత సలహా ఇస్తున్నారు.. దీనికి తోడు 3 గంటల కరెంట్ ఇస్తే ఏ మూలకు సరిపోదు. వారి మాటలు వింటే నవ్వొస్తున్నది. ఆ మోటర్లను కొనాలంటే మాటలా..! చాలా ఖర్చు అవుతుంది. కాంగ్రెసోళ్లు మాటలు వింటే మాకు మళ్లీ కష్టాలే. కాంగ్రెస్ పాలనలో బావులు, బోర్లకు మోటర్లు పెడితే ఎకరం పొలం కూడా పారని పరిస్థితి. రాత్రిళ్లు కరెంటు ఇచ్చేవాళ్లు. నెలకోసారి మోటర్లు కాలిపోతుండేవి. కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ రాదు, వ్యవసాయం బంద్ పెట్టుకోవాల్సిందే. కాంగ్రెస్‌ను రానివ్వం. గతంలో కాంగ్రెస్ పాలనలో రైతుల కష్టాలు చూసి కూడా మళ్లా దానికే ఓటేసి ఆ బాధలు తెచ్చుకుంటామా? ఒకరోజా కరెంటు 3 గంటలు అంటాడు.. మరొకరు అసలు తెలంగాణ అభివృద్ధి సాధించలేదంటారు. అబద్ధపు మాటలు చెప్పి హస్తం పార్టీ నాయకులు అధికారంలోకి రావాలని ఆశపడుతున్నారు. మతిభ్రమించి మాట్లాడటం సిగ్గుచేటు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది లేదు.. చచ్చేది లేదు.. కాంగ్రెస్ హయాంలో ఒక పంట పండాలంటే ఇబ్బందిగా ఉండేది. నీరు, కరెంటు లేక దిక్కులు చూసేవాళ్లం.. చేసిన అప్పులు తీర్చలేక ముఖాలు చాటేసుకునేవాళ్లం. కొంతమంది ఆత్మగౌరవం కోసం ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. ఆడబిడ్డలకు పెళ్లిళ్లు చేయలేక, పెట్టిన పెట్టుబడి రాలేక జీవనచక్రంలో ఉండేది. 20 ఏండ్ల కింద అప్పటి సర్కారు రాత్రి పూటనే ఎవుసానికి కరెంటు ఇచ్చేది. ఇక పొలానికి నీళ్లు పెట్టడానికి అర్ధరాత్రి పొలంకాడికి పోయి నీళ్లు పెట్టేటోళ్లం. పురుగో, ఫుట్రో కాళ్ల కింద ఏముందో తెలవకుండ మొండిగా కరెంటు కాడికిపోయి కరెంటు పెట్టినం. ఎప్పుడు కరెంటు ఉంటదో.. ఎప్పుడు ఉండదో తెలవక రాత్రంత జాగారం చేసేటోళ్లం. రాత్రంతా కూసుండి కరెంట్ పెడితె ఒక్క మడి కూడా పారకపోయేది. తెలంగాణ గవర్నమెంట్ అచ్చినంకగా తిప్పలు తప్పినయి. రాత్రి పూట కరెంట్ కాడికి పోవుడు బంద్జెంది. పగటిటేల పోయి కరెంట్ పెడుతున్న, మళ్లా కేసీఆర్ అత్తోని మా రైతులం మంచిగుంటం. లేకుంటే మళ్లీ టార్చి లైట్లు కొనుక్కునుడైతది. కాంగ్రెస్‌ను నమ్మితే కరెంట్ బందైతది. బీజేపీ మోటర్లకు మీటర్లు పెడుతది. వాళ్లు వద్దు.. వీళ్లూ వద్దు.. వాళ్ల కరెంట్ వద్దు.. తెలంగాణ వచ్చాక 24 గంటల కరెంటు వస్తున్నది. రైతు గోస చూసిన సీఎం కేసీఆర్.. రైతును రాజు చేయడంతోపాటు వ్యవసాయాన్ని పండుగలా మార్చారు. బీడు భూములు పచ్చని పంట క్షేత్రాలుగా మారాయి. రైతుల ఆత్మహత్యలు తగ్గినాయి. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి రావాలి.

- లవుడ్యా, రైతు, మాచారం తండా, బాలానగర్ మండలం, మహబూబ్‌నగర్ జిల్లా

కాంగ్రెసొస్తే మళ్లీ కరెంట్ కష్టాలే..

కాంగ్రెస్ పాలనలో కరెంటు ఎప్పుడొస్తదో తెల్వదుండె. మళ్ల ఇప్పుడు గనుక కాంగ్రెస్ వస్తే కరెంటు కష్టాలు మొదటికొస్తాయి. కరెంటు కోసం దినమంతా ఎదురుచూస్తూ ఉండాల్సిన పరిస్థితి వస్తది. గతంలో వ్యవసాయం కోసం లో ఓల్టేజీతో మోటరు పంపుసెట్టు పనిచేయక, సింగిల్ ఫేజ్ కరెంటుతో బావులు వద్ద ఎన్నో తిప్పలు పడ్డాం. సీఎం కేసీఆర్ సారు పుణ్యాన కరెంటు కష్టాలు తీరినవి. దినమంతా కరెంటు ఇస్తున్నడు. నాకున్న 4.5 ఎకరాల్లో రెండున్నర ఎకరాల వరి పంట వేసుకున్నాను. పగటిపూటనే పంపు కాడికి వెళ్లి మోటరు చాలు వేసి పొలంలో నీరు పారపెడుతాను. కాంగ్రెస్ పాలనలో కరెంటు కోసం రాత్రిపూట పంపుకాడికి పోవాల్సి వచ్చేది. గప్పుడే కరెంట్ ఇయ్యనోళ్లు గిప్పుడు ఇస్తామంటే నమ్ముతామా..? మూడు గంటలు కరెంటు సాలు అన్న వారు మళ్లా వస్తే మళ్లీ పాత కష్టాలు వచ్చేస్తాయి. మాకు ఇబ్బందులు రాకుండా ఉండాలంటే ఆల వెంకట్కోర్‌రెడ్డి ఎమ్మెల్యే కావాలి... కేసీఆర్ సారే మళ్లీ సీఎం కావాలి.

- గొల్ల కురుమూర్తి, కౌకుంట్ల, మహబూబ్‌నగర్ జిల్లా

భస్మాసుర హస్తం

- 3 గంటల కరెంట్ చాలంటున్న కాంగ్రెస్
- 10 హెచ్‌పీ మోటర్లతో సరిపోతదని సలహా
- హస్తం పార్టీ నేతల మాటలపై కర్నకుల కన్నెర్ర
- నువ్వొద్దు.. నీ కరెంటొద్దంటూ నినాదాలు
- ఓటుతో బుద్ధి చెబుతామని హెచ్చరిక

మూడు గంటలు కూడా ఉంటదో, లేదో..

సీఎం కేసీఆర్ ఇస్తున్న 24 గంటల కరెంటుతో నాలాంటి మహిళలు కూడా వ్యవసాయం చేసుకునే సొలత్ ఉంది. ఉదయం పూట చేను కాడికి పోయి పొలం పనులు చేసుకుంటూనే.. మోటర్ ఆన్‌చేసి నీళ్లు పారబెట్టుకుంటున్నాం. కానీ కాంగ్రెసోళ్లు మూడు గంటల కరెంట్ చాలంటున్నారు. మూడు గంటలు కూడా ఇస్తరో లేదో తెలియదు. ఒకవేళ ఇచ్చినా రాత్రికి ఇస్తరో, పగలు ఇస్తరో.. రాత్రి పూట ఇడిస్తే మహిళలు బావుల వద్దకు వెళ్లి నీళ్లు పారించుకునే అవకాశం ఉండదు. భూమిని నమ్ముకున్నోళ్లకంతా నష్టం జరుగుతుంది. మళ్లీ వ్యవసాయ భూములన్నీ బీడుపడుతాయి. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చెప్పిన మూడుగంటల కరెంటిస్తే రైతులంతా ఆత్మహత్య చేసుకునుడు ఖాయం. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నన్ని రోజులు ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయేవి. విద్యుత్ సరఫరా ఆగిపోయి పంటలకు నీరు అందక ఎండిపోయేవి. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక పదేండ్లలో కరెంటు సమస్యతో రైతులు రోడ్డెక్కిన ఘటనలు ఒక్కటి కూడా లేవు. నేడు మోటర్లకు నిరంతరం కరెంట్ ఇస్తున్నరు. కాంగ్రెస్ నాయకుల గారడి మాటలు రైతులు నమ్మే పరిస్థితి లేదు. కేసీఆర్ ఇస్తున్న 24 గంటల కరెంట్ మాకు చాలు. పంట సాగుకు రైతు బంధు కూడా ఇస్తున్నడు. మేము కేసీఆర్‌కే ఓటు వేస్తం. అందరికీ మంచి చేస్తున్న కేసీఆరే ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకుంటున్నాం.

- దాసరి మహేశ్వరి, మహిళా రైతు, అడ్డాకుల

మళ్లే వలస బాట పట్టాల్సి వస్తది..

తెలంగాణలో 24 గంటల కరెంట్ వద్దని.. మూడు గంటలు సరిపోతుందని టీపీసీసీ లీఫ్ రేవంత్‌రెడ్డి చెప్పడం చాలా విచిత్రంగా ఉన్నది. ప్రస్తుతం బీఆర్ఎస్ సర్కారు వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంట్ అందుతున్నది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడు గంటల కరెంట్ ఇస్తే పొలాలకు సరైన నీళ్లందక రైతులు వ్యవసాయం ఇడిసిపెట్టి మళ్లీ పట్నం, పూనా, బొంబాయికి వలస బాట పట్టాల్సి వస్తది. వలసలు వెళ్లిన చాలా మంది ప్రస్తుతం తిరిగి వచ్చి ఇక్కడే ఉండి వ్యవసాయం చేసుకుంటున్నారు. ఇతర రాష్ట్రాల వారు మన వద్దకు వ్యవసాయ కూలీలుగా వలసలు వచ్చి బతుకుతున్నారు. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మితే రైతులు ఆగమైతరు. మన పక్కన ఉన్న కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. అక్కడ ఐదు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి.. ఏ ఒక్కటి కూడా సక్రమంగా అమలు చేయడం లేదని, మాలాగా మీరు ఇబ్బందులుకు గురికావొద్దని మా బంధువులు చెబుతున్నారు. అక్కడ అమలు చేయని హామీలు మన వద్ద అమలు చేస్తామంటే నమ్ముడామా..? మోసపూరిత మాటలు చెప్పడం కాంగ్రెసోళ్ల నైజం. రైతులు 24 గంటల కరెంట్ అందించే సీఎం కేసీఆర్ వెంట ఉండి రాజేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం. రైతుల మేలుకోరే సీఎం కేసీఆర్ మళ్లీ రావాలి.

- విశ్వనాథ్‌రెడ్డి, రైతు, అప్పిరెడ్డిపల్లి, నారాయణపేట మండలం

గతంలో కంటి నిండా నిద్రపోయింది లేదు..

కాంగ్రెస్ పాలనలో కరెంట్ కష్టాలు అన్నీ ఇన్నీ కావు. ఏనాడూ కంటి నిండ నిద్రపోలేదు. రాత్రంతా జాగరం చేసేటోళ్లం. తెలంగాణ వచ్చిన తర్వాతనే బీఆర్ఎస్ హయాంలో మా బాధలు తీరాయి. 24 గంటల కరెంట్ ఉండడంతో ఎప్పుడంటే అప్పుడు పోయి నీళ్లు పారబెట్టుకుంటున్నాం. కాంగ్రెసోళ్లేమో ఇప్పుడు మూడు గంటల కరెంట్ చాలంటున్నారు. ఎట్ల సరిపోతది. ఆ కరెంట్‌తో మొదటి మడి కూడా పారదు. ఇంకా 10 హెచ్‌పీ మోటర్ పెట్టుకోవాలని చెప్తున్నారు. అంత పెద్ద మోటర్ కొనాలంటే మా వద్ద పైసలు కూడా లేవు. కాంగ్రెస్‌ను నమ్మితే మళ్లీ పాత కథే అవుతది. కాంగ్రెసోళ్లకు వ్యవసాయం గురించి ఏం తెలువదని అర్థమైంది. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టాల్సి వస్తే భూములు ఎడారిగా మారడం ఖాయం. కాంగ్రెస్ వస్తే రైతులకు మళ్లీ మోటర్ల వద్ద పడిగాపులు తప్పవు. అనగాహన లేని కాంగ్రెస్ కంటే బీఆర్ఎస్ పాలన మంచిది. నిరంతరం ఉచిత కరెంట్ ఇచ్చి బీడు భూములను సాగులోకి తెచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వానికే రైతులు మద్దతు ఉంటుంది. మాకు 3 గంటల కరెంట్ వద్దు.. 24 గంటల కరెంటే కావాలి. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే రావాలి.

- బంతి గోవిందు, రైతు, కొత్తపల్లి మండలం, నారాయణపేట జిల్లా

హస్తం పార్టీ వస్తే మన బతుకులు ఆగమే..

అనుకోకుండా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 24గంటల కరెంటు పోతది. మిణుకు, మిణుకుమంటూ 3గంటల కరెంటే దిక్కైతది. మన బతుకులు ఆగమైతవి. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు మూడు, నాలుగు గంటల కరెంటు ఉండడంతో ఒక్క మడి కూడా నీళ్లు పారేది కాదు. నాకున్న మూడెకరాల్లో అరఎకరం మాత్రమే సాగు చేసేవాడిని. అది కూడా పండేది కాదు. అష్టకష్టాలు పడ్డాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత సీఎం కేసీఆర్ ఇచ్చిన 24గంటల కరెంటుతో మా జీవితాలు మారిపోయినయి. 24గంటల కరెంటు ఇవ్వడం, రైతుబంధు లాంటి పథకాలు అమలు చేయడంతో ఉన్న మూడెకరాలతోపాటు పక్కనే ఉన్న వారి పొలాలు కౌలుకు తీసుకొని సాగుచేస్తున్నా. అప్పట్లో 50బస్తాల ధాన్యం కూడా పండేవి కాదు. ఇప్పుడు ఏకంగా 600 బస్తాల ధాన్యం పండిస్తున్నా. మా పొలంలో భూగర్భజలాలు పెరగడంతో బోరులో పుష్కలంగా నీళ్లు వచ్చినయ్. 24గంటల కరెంటుతో ఇప్పుడు పుష్కలంగా ఏడాదికి రెండు పంటలు పండుతున్నయి. వరితోపాటు కూరగాయలు కూడా సాగు చేస్తున్నా. ఇప్పుడు మూడెకరాలు సాగు చేస్తుండటంతో ప్రతి పంటకు ఆదాయం వస్తుంది. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు అమలుకు సాధ్యం కాని హామీలు ఇస్తున్నారు. కర్ణాటకలో 24గంటల కరెంటు ఇస్తామని చెప్పి మోసం చేసి ఓట్లు వేయించుకొని..కేవలం 3గంటల కరెంటు మాత్రమే ఇస్తుంది. అక్కడ రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేసే పరిస్థితులు నెలకొన్నాయి. ఇక్కడ కూడా కాంగ్రెస్‌కు ఓటేస్తే అలాంటి పరిస్థితులే ఏర్పడే ప్రమాదం ఉంది. కాబట్టి రైతులందరూ గమనించి మళ్లీ రైతుల మే